క్లుప్తంగా

అభివృద్ధి పనులపై సమీక్ష



సమీక్ష సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు, అధికారులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధుమోహన్ అధ్యక్షతన మంగళవారం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, త్వరలో జరిగే బోనాల పండగ వేడుకల నిర్వహణ గురించి చర్చించారు. కార్యక్రమంలో కమిషనర్ బి.వెంకట్రామ్, వైస్ చైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్, రవినాయక్, సుమన్, రాజు, హేమలత, పద్మ, తేజస్విని, భావన, మౌనిక, డీఈఈ యాదయ్య పాల్గొన్నారు.

భక్తుల కొంగు బంగారం



భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజున ఎల్లమ్మను భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మొక్కులు, కానుకలు చెల్లించుకున్నారు. సామూహిక శ్రీ సత్యానారాయణ వ్రతాలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ రత్నం, పూజారులు, పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలను విజయవంతం చేయండి

కాంగ్రెస్ నేతల ఇంటింటి ప్రచారం



కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: జూలై 2న నిర్వహించనున్న రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి మూడు బహుమతులు ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్, స్మార్ట్ వాచ్, ఇయర్‌ప్యాడ్స్, హర్డ్ డ్రైవ్, అలాగే నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాలరాజు, చంద్రయ్య, శ్రీకాంత్, శేఖర్ ఉన్నారు.

ఎస్టీ హాస్టల్‌లో వసతులు కల్పించండి: ఎన్ఎస్‌యూఐ

కడ్తాల్: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ కోరారు. మంగళవారం స్థానిక ఎస్టీ బాలుర వసతి గృహన్ని ఎన్ఎస్‌యూఐ నాయకులు సందర్శించి.. వసతి గృహంలోని విద్యార్థులతో, వసతిగృహ సంక్షేమాధికారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వసతి గృహంలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు పవన్‌కల్యాణ్, దర్శన్, లడ్డూ తదితరులు ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

హయత్‌నగర్: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒక్కరి రక్తంతో ముగ్గురు ప్రాణాలను రక్షించవచ్చని టీఎస్ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనర్ సూచన మేరకు మంగళవారం ఆర్టీసీ కార్మికులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత, డిపో మేనేజర్ రఘు, అసిస్టెంట్ మేనేజర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలాల అభివృద్ధిపై నిర్లక్ష్యమేలా?



అందెలను ఆశీర్వదిస్తున్న కాలనీవాసులు

బీజేపీ నాయకుడు శ్రీరాములు యాదవ్

బడంగ్‌పేట్: నాలాల అభివృద్ధి చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. మంగళవారం బడంగ్‌పేటలోని శివనారాయణపురం కాలనీ నుంచి 6వ రోజు జన సంపర్క్ అభియాన్ పాదయాత్ర ప్రారంభించారు. శివనారాయణపురంతో పాటు పలు కాలనీల మీదుగా అల్మాస్‌గూడలోని రాజీవ్‌గృహకల్పలోకి ప్రవేశించారు. అడుగడుగునా అందెలను మహిళలు, కాలనీలవాసులు ఆప్యాయంతో పలకరించి స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడంగ్‌పేట కార్పొరేషన్‌లో కాలనీలు పెరుగుతున్న డ్రైనేజీ అవుట్‌లెట్ గురించి మంత్రి సబితారెడ్డి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షాలు సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం ఇచ్చే సంప్రదాయం మంత్రి సబితకు లేనట్టుందని ఎద్దేవా చేశారు. కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ముందుకు సాగుతున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిత, రమాదేవి, మాధురి, పద్మ, శ్రీధర్‌రెడ్డి, లీల, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, సంజీవరెడ్డి, యాదగిరి, మల్లేష్ యాదవ్, రామకృష్ణారెడ్డి, భాస్కర్, శూరకర్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ఎదగాలి

రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రచార కార్యదర్శి చంద్రయ్య

మహేశ్వరం: ముదిరాజ్‌లు విద్యా, రాజకీయ, ఆర్థిక, సామాజికంగా ఎదగాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రచార కార్యదర్శి కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహేశ్వరం పట్టణ శాఖ ముదిరాజ్ సంఘం కార్యకర్తల సమావేశం నిర్వహించి, నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి హక్కుల సాధించుకోవాలన్నారు. విద్యా, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ముదిరాజ్‌లకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. అన్ని రంగాల్లో ఎదిగినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అంతకు ముందు మహేశ్వరం గ్రామ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా కటికల శ్రీనివాస్ ముదిరాజ్‌ను సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పరమేష్, శ్రీహరి ముదిరాజ్, జంగయ్య ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్, చంద్రయ్య ముదిరాజ్, మైసయ్య ముదిరాజ్ పలువురు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లతో ప్రధానోపాధ్యాయులు

కడ్తాల్: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మండల పరిధిలోని 23 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం ప్రభుత్వం నుంచి వచ్చిన ట్యాబ్‌లను మండల నోడల్ అధికారి జంగయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మమ్మ, అరుణమ్మ, ఖలీల్ అహ్మద్, యాదయ్య, జహంగీర్, విద్యావతమ్మ, తిరుపతయ్య, రమాదేవి, రవీందర్‌రెడ్డి, సలోమి రాజకుమారి, ఎలిజబెత్, సంతోష్, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్, భాగ్యమ్మ, కొండల్, అరుణ, విష్ణు, లత, రాధిక, కోఆర్డినేటర్ సాయి, సీఆర్‌పీలు మల్లేశ్, శ్రీరాములు ఉన్నారు.

సైదాబాద్‌లో ఉద్రిక్తత

- ఆలయ ప్రహరీ, పూజారి గది కూల్చివేత
- అధికారుల సమన్వయలోపమే కారణం

సైదాబాద్: ప్రభుత్వశాఖల అధికారుల సమన్వయ లోపం సైదాబాద్‌లో ఉద్రిక్తతకు దారి తీసింది. రహదారి విస్తరణ పనుల్లో భాగంగా సైదాబాద్ ప్రధానరహదారిపై ఉన్న హనుమాన్ దేవాలయ ప్రహరీని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చారు. దీంతో భక్తులు, పలుపార్టీల నాయకులు ఆలయం వద్దకు పెద్దసంఖ్యలో చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక కార్పొరేటర్, పలువురు నాయకులు విషయం తెలుసుకునేందుకు పలువురు అధికారులను సంప్రదించినా పొంతన లేని సమాధానం ఇవ్వడం, తమకు తెలియదంటూ తప్పించుకోవడం గందరగోళానికి దారి తీసింది. జీహెచ్ఎంసీ అధికారుల తీరుపై ఆలయ కమిటి సభ్యులు, నాయకులు, భక్తులు సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీకి ఫిర్యాదు చేసారు. న్యాయస్థానం ఉత్తర్వులు ధిక్కరించి కూల్చివేతలు చేపట్టిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు సౌత్‌జోన్ డీసీపీ రూపేష్‌కు ఫిర్యాదు చేసారు.

అభివృద్ధిని పట్టించుకోని కార్పొరేటర్

సైదాబాద్: సొంత పార్టీ కార్యాక్రమాలకే పరిమితమవుతున్న సైదాబాద్ బీజేపీ కార్పొరేటర్ డివిజన్ పరిధిలో అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదని డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. మంగళవారం సైదాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్పొరేటర్‌గా గెలిచిన గడిచిన రెండున్నర ఏళ్లలో డివిజన్ పరిధిలో జీహెచ్ఎంసీ నిధులతో చేపట్టిన ఒక్క అభివృద్ధి పనిని చూపించగలరా అని ఆయన కార్పొరేటర్‌ను ప్రశ్నించారు. మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే సైదాబాద్‌లో ప్రారంభించి వెళుతున్న పలు అభివృద్ధి పనులను అడపా దడపా పర్యవేక్షించడమే కార్పొరేటర్ విధులా అని ఆయన ఎద్దేవా చేసారు.

అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కందుకూరు: మండలంలోని బీసీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన అతిథి ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగభూషణాచారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, భౌతిక, జీవ, సాంఘీక శాస్త్రాలు, కామర్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, సబ్జెక్టులు బోధించాల్సి ఉంటుందన్నారు. సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్, బీఎడ్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ నెల 28 లోపు తమ పాఠశాలలో బయోడేటా, సంబంధిత జిరాక్స్ పత్రాలను అందజేయాలన్నారు. డెమో, ఇంటర్వ్యూలను పాలమాకులలోని మహేశ్వరం బాలికల బీసీ గురుకుల పాఠశాలలో ఈ నెల 30న ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

హుడాకాంప్లెక్స్: జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తొమ్మిదేళ్లలో ప్రధాని నరేంద్రమోడీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు అంజన్‌కుమార్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

హుడాకాంప్లెక్స్: రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 4, 5వ తరగతులకు సంబంధించి (హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా యువజన, క్రీడల అధికారి ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఎంపికలను జూలై 5వ తేదీ లోపు నిర్వహిస్తారని, ఎంపికైన బాలబాలికలు మాత్రమే జిల్లాస్థాయిలో పాల్గొనుటకు అర్హులని పేర్కొన్నారు. 14వ తేదీన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలు జిల్లాస్థాయిలో నిర్వహించే ఎంపిక ప్రక్రియలో పాల్గొంటారని, జిల్లాస్థాయిలో ఎంపికై న వారిని మాత్రమే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని చెప్పారు. మూడు దశలలో జరిగే ఎంపికలో 4, 5వ తరగతుల్లో 10 మంది చొప్పున బాల, బాలికలను ఎంపిక చేస్తామన్నారు. 4వ తరగతి కోసం 8 నుంచి 9 సంవత్సరాల మధ్య వయస్సు, 5వ తరగతికి 9 నుంచి 10 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని, అదే విధంగా బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ప్రొగ్రెస్ కార్డ్, బోనఫైడ్, పాస్‌పోటోలు తీసుకుని రావాలని తెలిపారు.

మండలముగా ప్రకటించాలి

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీఓ సూరజ్‌కుమార్‌కు, కందుకూర్‌లో అడిషనల్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కు మంగళవారం వినతిపత్రాలను అందజేశారు. మండలం ఏర్పాటు కావడానికి గ్రామానికి అన్ని అర్హతలున్నాయన్నారు. 15 నుంచి 20 కి.మీ దూరంలో ఉన్న తలకొండపల్లి మండల కేంద్రానికి వెళ్లి పనులు చేసుకోవాలంటే మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి, రేణురెడ్డి, వెంకటయ్య, డేవిడ్, శరత్‌చంద్ర శర్మ, రాజెందర్, జంగయ్య పాల్గొన్నారు.

బైక్ ట్రాలీతో డబ్బు ఆదా



బైక్ ట్రాలీ

కందుకూరు: తక్కువ ఖర్చుతో సరుకులను గమ్యస్థానానికి చేర్చేలా వినూత్నంగా ఆలోచించిన ఓ వ్యక్తి తన బైక్‌ను ట్రాలీగా మార్చుకుని తాను తయారు చేసిన విస్తరాకులను షాపులకు తరలిస్తూ ఉపాధి పొందుతున్నాడు. మండలంలోని జైత్వారానికి చెందిన రాంచంద్రి గ్రామంలో కుటీర పరిశ్రమగా విస్తరాకులను తయారు చేసుకుంటున్నాడు. వాటిని ఆటో ట్రాలీలో తరలించడానికి ఖర్చు అధికమవుతుంది. దీంతో తన బైక్‌కు రూ.15 వేలు ఖర్చు చేసి ట్రాలీని తయారు చేసి అనుసంధానం చేయించుకున్నాడు. దానిపైనే తాను తయారు చేసిన విస్తరాకుల కట్టలను వేసుకుని కందుకూరు చౌరస్తాలోని షాపులకు విక్రయిస్తున్నాడు. దీంతో అతని ఆలోచనలను పలువురు అభినందిస్తున్నారు.

డ్రైనేజీ పనులు పూర్తి చేయండి



భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఏఈ ప్రశాంతి

హుడాకాంప్లెక్స్: అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం డివిజన్ పరిధి పోచమ్మ బాగ్‌కాలనీలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ ఆధునీకరణ పనులను జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారి ప్రశాంతితో కలిసి బీఆర్ఎస్ నాయకులు దయాకర్‌రెడ్డి, బాలకిషన్, సుదర్శన్ ముదిరాజ్, ఆనంద్, రాఘవేంద్రగుప్తా, కాలనీవాసులతో కలిసి యూజీడీ పైపులైన్ పనులను పరిశీలించారు. 15 రోజుల క్రితం రోడ్డును తవ్వడం వల్ల రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని వెంటనే పనులు జరిగేలా చూడాలని జీహెచ్ఎంసీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ప్రశాంతి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వారం రోజుల్లో యూజీడీ పైపులైన్‌ను పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. పోచమ్మబాగ్ కాలనీకి ఆనుకుని ఉన్న ఎస్‌వీఆర్ఎస్ బృందావనంలో నివాసముంటున్న 35 అపార్ట్‌మెంట్ల నుంచి డ్రైనేజీ నీరు మొత్తం మా కాలనీ గుండా ప్రవేశిస్తుందని దానికి కూడా పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



సీఐ ఉపేందర్, ఎస్ఐ సత్యనారాయణను సన్మానిస్తున్న నాయకులు

సీఐ ఉపేందర్

ఆమనగల్లు: అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని ఆమనగల్లు సీఐ ఉపేందర్ అన్నారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు పరిరక్షణ సాధ్యమని అన్నారు. బదిలీపై వెళ్తున్న సీఐ ఉపేందర్, ఎస్ఐ సుందరయ్య, ఏఎస్ఐ నిరంజన్‌కు ఆమనగల్లు పట్టణంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఉపేందర్, ఎస్ఐ సుందరయ్యను ఆమనగల్లు ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ అనురాధ, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్, వైస్ చైర్మన్ సత్యం, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, వివిద పార్టీల నాయకులు, అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ మాట్లాడుతూ.. ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల, అధికారుల తోడ్పాటుతో ఆమనగల్లు సీఐగా సమర్థవంతంగా పనిచేయగలిగానని చెప్పారు. పోలీసు బాధ్యతలతో పాటు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఆయన చెప్పారు. దాదాపు 800 మంది నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ ఇవ్వడం తనకు సంతృప్తినిచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కుమార్, సరిత, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, అమర్‌సింగ్, సోన శ్రీనునాయక్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నారాయణ, కౌన్సిలర్లు చెన్నకేశవులు, శేఖర్, అంబేద్కర్–పూలే జాతర కమిటీ వ్యవస్థాపకులు సుధాకర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు



డ్రైనేజీ మరమ్మతుల పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీ, పద్మావతి కాలనీలలో డ్రైనేజీ పైప్‌లైన్ పగిలిపోవడంతో కాలనీల వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంగళవారం అధికారులతో కలసి కాలనీలలో పర్యటించి వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్యల పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు.ఎలాంటి సమస్య అయిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు మూర్తి, పాండు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

అగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కార్పొరేటర్.....

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహేబ్‌నగర్‌లోని అగన్వాడి కేంద్రాన్ని మంగళవారం స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు.

సీహెచ్‌సీ.. నామ్‌కే వాస్తే

- గతేడాది పీహెచ్‌సీ నుంచి సీహెచ్‌సీగా రూపాంతరం
- అరకొర వైద్యులతో అందని వైద్య సేవలు
- సీజనల్ వ్యాధులతో ఆస్పత్రులు కిటకిట



యాచారం సామాజిక ఆరోగ్య కేంద్రం

యాచారం: ఒక్కసారిగా మారిన వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. హైదరాబాద్-నాగార్జునసాగర్ రహదారిపై యాచారం మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఉంది. ఈ కేంద్రానికి యాచారం మండల రోగులే కాకుండా, మంచాల, కందుకూర్, ఇబ్రహీంపట్నం, నల్లగొండ జిల్లా చింతపల్లి, మర్రిగూడ మండలాల నుంచి రోగులు వస్తారు. ఈ ఆస్పత్రికి గతంలో ఎంతో పేరుండేది. ఆయా గ్రామాల నుంచి నిత్యం 200 మందికి పైగానే రోగులు వస్తారు. వారం రోజులుగా వాతావరణ మార్పుల వల్ల కాళ్లు, కీళ్లు, ఒళ్ల నొప్పులు, విష జ్వరాలు వంటి వ్యాధుల బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మంతన్‌గౌరెల్లి, మాల్, కొత్తపల్లి, తక్కళ్లపల్లి, నందివనపర్తి, మొండిగౌరెల్లి, నల్లవెల్లి, చింతుల్ల తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు వస్తారు. ఆస్పత్రిలో రక్త, మూత్ర తదితర పరీక్షలు నిర్వహించి కావాల్సిన మందులు అందజేస్తున్నారు. జ్వరాలు సోకి అస్వస్థతకు గురైన రోగులకు ఆస్పత్రిలోనే గ్లూకోజ్ బాటిల్స్ ఎక్కిస్తున్నారు. ఇంకా మెరుగైన వైద్యం అందజేయాల్సి వస్తే రోగులను మరిన్ని పరీక్షల కోసం ఇబ్రహీంపట్నంలోని క్లస్టర్ ఆస్పత్రికి, నగరంలోని ఉస్మానియా ఆస్పత్రికి పంపిస్తున్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులు కిటకిట..

సీజనల్ వ్యాధులతో ప్రైవేట్ ఆస్పత్రులు కూడా కిటకిటలాడుతున్నాయి. మాల్ కేంద్రంలో ఉన్న పలు ప్రైవేట్ ఆస్పత్రులు ఇన్‌పేషెంట్స్‌తో నిండిపోతున్నాయి. జ్వరాలు సోకి ఆస్పత్రికి వెళ్తే వివిధ పరీక్షల పేరుతో వేలాది రూపాయలు వసూల్ చేస్తూ దోపిడీ చేస్తున్నారు. వర్షాలు కురుస్తున్నా కూడా గ్రామాల్లో నీటి ట్యాంకులు శుభ్రం చేయకపోవడంతో తాగేనీటిలో తోక పురుగులు వస్తున్నట్లు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్ల సరఫరా అవుతున్నా ట్యాంకులను నెలనెలా శుభ్రం చేయడంలేదు. కలుషితమైన నీటిని సరఫరా చేయడంతో ప్రజలు రోగాలపాలు అవుతున్నారు. నీటి ట్యాంకుల శుభ్రతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్పు..

యాచారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గతేడాది సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేశారు. ఈ ఆస్పత్రి ప్రస్తుతం వైద్య విధాన పరిషత్ కింద మార్చబడింది. ఆస్పత్రి పేరు మారిందే కాని సేవలు మాత్రం మారలేదు. కేవలం ఇద్దరు వైద్యులు, 14 మంది శానిటేషన్ సిబ్బందిని మాత్రమే నియమించారు. నియమించిన వైద్యులు కూడా సక్రమంగా ఆస్పత్రికి రావడం లేదని ఆరోపణలు ఉన్నాయి. నేటికీ పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించలేదు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు యాచారం ఆస్పత్రి ఎంతో పేరు పొందింది. కాని ఏడాది కాలంగా ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిలిపేశారు. పేద మహిళలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తూ అప్పులబారిన పడుతున్నారు.

అన్ని పరీక్షలు ఇక్కడే చేయాలి



వాతావరణ మార్పుతో జ్వరం రావడంతో వారం రోజులుగా శరీరం సహకరించడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. రెండు రోజుల్లో జ్వరం తగ్గకుంటే రక్త, మూత్ర పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. అయితే మరికొన్ని టెస్టులు బయట ఆస్పత్రుల్లో చేయించుకోవాలని సూచించారు. ఆస్పత్రి సీహెచ్‌సీ స్థాయికి పెరిగింది. అన్ని టెస్టులు ఇక్కడే చేస్తే మాకు ఆర్థికభారం తగ్గుతుంది.

– చెన్నమ్మ, చౌదర్‌పల్లి

నిత్యం 200 మంది వస్తున్నారు



యాచారం ఆస్పత్రికి నిత్యం 200 మందికి రోగులు వస్తున్నారు. అందులో సగానికి పైగా రోగులు కాళ్లు, కీళ్లు, ఒళ్లు నొప్పులు, జ్వరాలతో వస్తున్నా వారే ఉంటున్నారు. రోగులకు పరీక్షలు నిర్వహించి మంచి మందులు అందజేస్తున్నాం. వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యాయి. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. కాచి చల్లార్చిన నీటినే తాగాలి.

– డాక్టర్ ప్రియాంక, వైద్యురాలు, యాచారం సీహెచ్‌సీ

ట్యాంకులు శుభ్రం చేయిస్తాం



వర్షాల నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా ప్రతి గ్రామంలో ఉన్న నీటి ట్యాంకులను శుభ్రం చేయిస్తాం. ఎక్కడైనా నీటి పైపులు లీకేజీలైతే వెంటనే మరమ్మతులు చేయిస్తాం. ప్రతి ట్యాంకుకు పైకప్పులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచిస్తాం.

– విజయలక్ష్మి, ఎంపీడీఓ, యాచారం

తుల్జాపూర్‌లో ఎమ్మెల్సీ పూజలు

ఆమనగల్లు: మహారాష్ట్రలోని తుల్జాపూర్‌లోని తుల్జాభవాని అమ్మవారి ఆలయాన్ని మంగళవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. సీఎం కేసీఆర్‌తో పాటు మహారాష్ట్ర పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్సీ పర్యటనలో భాగంగా తుల్జాపూర్‌లోని ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు.

ఓటర్ సర్వేను పక్కాగా చేపట్టాలి

బీఎల్‌ఓలతో తహసీల్దార్ సమీక్ష

తలకొండపల్లి: ఓటర్ తుది జాబితాకనుగుణంగా ఇంటింటి సర్వే చేపట్టాలని తహసీల్దార్ కృష్ణ బీల్‌ఓలనుఆదేశించారు. మంగళవారం బీఎల్‌ఓలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి యొక్క ఓటును ఫామ్-6 ద్వారా నమోదు చేయాలన్నారు. బీఎల్‌ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ ఇంట్లో ఉన్నాడా లేదా అని తనిఖీ చేయాలన్నారు. ఎవరైనా చని పో యి ఉంటే ఓటర్ లిస్టు నుంచి ఫామ్-7 ద్వా రా తీసివేయాలని తెలిపారు. ఒక వ్యక్తి యొక్క ఓటు రెండు ప్రదేశాల్లో నమోదై ఉంటే ఎక్కడ ఉంచుకుంటారని వారిని అడిగి వివరా లు సేకరించాలన్నారు. వారు కోరుకున్న ప్రదేశంలో ఓటును నమోదు చేయాలని చెప్పారు. తు ది జాబితాను నెలాఖరులోగా కార్యాలయంలో అందజేయాలని బీఎల్‌ఓలకు సూ చించారు. కార్యక్రమంలో డీటీ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ బాలవర్ధన్, ఆర్ఐ మంజుల, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.